**నాటిక**



# ప్రేమలేఖ

బి.వి. భాస్కర

ఇందులోని సజీవ పాత్రలు:

1) ధర్మారావు—రిటైర్డ్ క్లర్క్
2) శాంతమ్మ—ధర్మారావు భార్య.
3) సూర్యం—శాంతమ్మ, ధర్మారావుల ఏకైక పుత్రుడు, బి. ఏ స్టూడెంట్.
4) అవతారం—ఇంటి నౌకరు.

నిర్జీవ పాత్రలు:

1) చిన్నబల్ల, 2) పుస్తకాల షెల్ఫ్, 3) కొన్ని పుస్తకాలు, 4) కుర్చీ, 5) చిన్న రౌండ్‌టేబుల్, 6) పూలకుండీ, 7) కొన్నిపూలు, 8) కాలెండర్ 9) ఒకటి రెండు సీనరీలు, 10) ఓ ఇంగ్లీష్ డిక్షనరీ వాల్యూమ్. 11) ముక్కు పొడుం డబ్బా, 12) ముక్కుపొడుం పొట్లం, 13) సన్న సుత్తి, 14) ప్రేమలేఖ, 15) పాత ఇన్‌లాండ్ లెటర్, 16) తాళం.గుత్తి.

[తెర తెరవబడగానే రంగస్థలంపై సాధారణ కుటుంబం. ఒక మూలగా చిన్న బల్ల. దానిపై పుస్తకాల షెల్ఫ్. దానిలో చిందర వందరగా పడవేసిన పుస్తకాలు. రంగస్థలం మధ్యగా కాస్త వెనుక ఒక కుర్చీ, దానికి ముందుగా పూలకుండీతో చిన్న రౌండ్ టేబిల్ వుంటుంది. కుర్చీలో ధర్మారావు కూర్చొని ఇంగ్లీషు పుస్తకం చదువుతూంటాడు. గోడకు ఒక కాలెండర్ ఒకటి రెండు సీనరీలు వేలాడుతూ వుంటాయ్. ఇంటినౌకరు అవతారం వస్తువులు తుడుస్తూ వుంటాడు]

అవతారం: — నాయుడోరి తోటలోన నల్లతుమ్మ చెట్టుకాడ — (వస్తువులు సర్దుతూ పాటపాడుతూ వుంటాడు.)

ధర్మారావు:— తారం!

అవ: అయ్య! నాయుడోరి తోటలోన—

ధర్మా: ఒరేయ్ తారం! (గట్టిగా పిలుస్తాడు)

అవ: (గట్టిగా) అయ్య.

ధర్మా: అమ్మగారేం చేస్తున్నారో?

అవ: (నిర్లక్ష్యంగా) ఏమో బాబయ్యా నాకు తెల్దు.

ధర్మా: కాస్త చూసొచ్చి చెప్పు.

అవ: ఎందుకు బాబూ?

ధర్మా: నారేయ్! చూసొచ్చి చెప్పరా అంటే ఎందుకు, గిందుకు అని ప్రశ్నిస్తావేం?

అవ: నేను గిందుకు అని ప్రశ్నించినానా?

ధర్మా: అబ్బబ్బ గిందుకు? అని మాత్రమే ప్రశ్నించావుగాని. పోయి అమ్మగారేం చేస్తున్నారో చూసిరా.

అవ: (విసుగ్గా) ఊ! సిత్తం (వెళ్ళి కాసేపు వుండి మళ్ళీ వస్తాడు. ఈలోగా ధర్మారావు ముక్కు పొడుం పీల్చడం కోసం జేబులోంచి ముక్కు పొడుం డబ్బాను తీసి మూత తెరుస్తాడు. ముక్కు పొడుం వుండదు. పెదవి విరుస్తాడు)

ధర్మా: చూశావా? (అవతారం వైపు చూసి, అంటాడు)

అవ: సిత్తం వంటసేస్తున్నట్టున్నారు బాబూ, అమ్మగోరికి అగపడితే సెప్పిన పని చెయ్యకుండా ఇక్కడ తచ్చాడుతన్నా వేమని అరుస్తారని కనపడకుండ వచ్చేసినా (పెదవులమీద నవ్వుతూ అంటాడు)

ధర్మా: ఒరేయ్ తారం! అమ్మగార్ని పావలా అడిగి ముక్కు పొడుం పట్రా.

అవ: అమ్మ బాబోయ్, అమ్మగోర్నే నా ముక్కు పిండేస్తారు బాబూ.

ధర్మా: (ముక్కుపొట్టు విడిచి) పోనీ వెళ్ళి ఆ గురవయ్య కొట్లో అప్పన్నా పట్టుకురా డబ్బులు తరువాత పంపిస్తానని చెప్పు.

అవ: అమ్మగోరు సెప్పిన పనికి సరుదుడు పూర్తి సెయ్యకపోతే నామీద విసిరి పడతారు బాబూ.

ధర్మా: (విసుగ్గా) ఊ! ప్రొద్దస్తమానం అమ్మగారూ—అమ్మగారు. ఇక్కడ అయ్యగారు చెపుతున్నారు తెలుసా?

అవ: అది నిజమే నమండి! మరి అమ్మగోరి పెత్తనం సెనామణిగా వుంది కద బాబా అమ్మగోరు సెప్పిన పనికి పని కాకపోతే నా నోరి గుటుక్కుమంటదాయె.

ధర్మా: (తనలోతాను చిన్నగా) నా ఖర్మకి నౌకరు కూడా మంకవయ్యాడు (పెద్దగా,) ఒరేయ్ తారం! మా బాబువిగా ఏమనుకోకుండ కాస్త తెచ్చిపెడుతూ నీకు పుణ్యముంటుంది, అమ్మగారికి ఏదో

వాంటినేవర్రి చెపుతాగా (ఇబ్బిమాటాడుతున్న ధోరణిలో అడుగుతాడు)

అవ: అప్పైనా అమ్మగోరు చెప్పేదే ఆ గురనాయ్ గోడు ఇయ్యడు గద బాబూ.

ధర్మా: ఊ. ఇనరకు కొట్టువాడికి కూడా బోకునయ్యా నన్నమాట ఖర్మ.

అవ: బాబా!

ధర్మా: ఊ!

అవ: అమ్మగోర్ని డబ్బులు మీరే అడక్కూడదా బాబా?

ధర్మా: నేనా? అమ్మగార్నా? ఇంకా నియం.

అవ: యేంటి బాబా ఆ మ్మగోరంటే మీ కంత బయం? అయినా మీరు కాబట్టి అలా వూరుకుంటుండారు గాని, నా నాటి దంగా నా పెళ్ళాంగాని యిలా చేతనం సెలాయిత్తే నా, నా పీకబోము యొముక విరగ్గొడిసి పాయ్‌లో కుక్కి పోడ్మా. ఆ తరువాత యేమన్నా అయిందే మానే.

ధర్మా: వొరేయ్! కాస్త చిన్నగా మాట్లాడు ఆమెగాని వినేసిందంటే, ఇద్దరినీ అంత పని చేసి తీర్తుంది. (కాసేపాగి, దిగులుగా) ఏరా? ఇప్పుడు పిప్పాడికి నిటికెడు పొడుమైనా లేదే.

అవ: ఉండండి బాబా, నా దగ్గరున్న డబ్బుల్తో యెట్టో కొత్తా. తరవాత వున్నప్పుడిచ్చుకుందురుగాని (పొడుం భాగి అని నీళ్ళాత్తు వుంటాడు)

ధర్మా: వోరేయ్ కాస్త త్వరగా రా. (అవతారం వెళ్ళాక,) ఈ మాతం జాలి ఎన్ను కట్టుకున్న దానికి లేకపోయె గదరా.

(శాంతమ్మ ప్రవేశిస్తుంది.)

శాంతమ: ఒరేయ్ తారం! తారం!. ఒరే అవతారం ఎక్కడ చచ్చావురా? ఎక్కడ అవ రించాడో ఈ అవతారం గాడు మరీ ఈ నౌకరకు తెగ్గ లేకుండా పోతుంది. అనుమరి. నెల నెలా జీతం రాళ్ళూ, మూడుపూట్లా తిండీ. రంచన్‌గా పారేస్తూంటే కళ్ళు నెత్తికొచ్చి వూరుకు. అబ్బబ్బ. ఒరే తారం .. (పిలవడం ఆపి, కుర్చీ వున్న వైరు చూసి) ఏమండోయ్! అవతారంగా డెక్కడికి పోయ్యాడు? (చిన్నగా అడుగుతుంది. ధర్మారావు వినిపించుకోడు) ఏమండోయ్! (పెద్దగా అరుస్తుంది.)

ధర్మా: పిలిచావా! (చిన్నగా అంటాడు)

శాం: లేదు. అరిచా, పిలిస్తే వినిపించుకునే రకమైతేగా: అవతారంగా డెక్కడ చచ్చాడురా?

ధర్మా: (ఇంగ్లీషు పుస్తకం చదువుతున్న ధోరణిలో, పుస్తకంలోకి చూస్తూ) హి హేస్ గాన్ టు బ్రింగ్ స్నఫ్ పౌడర్.

శాం: అదిగో మళ్ళీ ... ఇలా విన్నడూ ఇంగ్లీషులో చెప్పొద్దని లక్షసార్లయినా చెప్పాను. చెప్పేదేదో తెలుగులో చెప్పరాదూ. వినాల్సైతే చదివానయ్యా బి. ఏ.

ధర్మా: అబ్బబ్బ, తెలుగులోనే చెపుతానుండవే. అయినా వాడిమీదెందుకు అలా విరుచుకుపడ్తావ్ పాపం! చాల మంచివాడు. వాడిలాంటి నౌకరు దొరకడం కష్టం. పొగొట్టుకున్నావా—వాడు కాబట్టి నీదగ్గరిలాగో వేగుతున్నాడు, పాపం.

శాం: ఏం? నా దగ్గర వేగడానికి. వాడికి చేసేమన్నా కూడు పెట్టడం లేదా, గుడ్డ లివ్వడం లేదా, కరెక్ట్‌గా జీతం ఇవ్వడం లేదా? అయినా వాడి మంచి చెడ్డలను గురించి చెప్పమని నిన్నెవరడిగారు? వాడెక్కడ చచ్చాడో విడవమని విడుస్తున్నా. అంతే.

ధర్మా: చెప్తానుండవే.

శాం: చెపుతాను అంటావే కానీ...త్వరగా చెప్పు నా కవతల బొచ్చెడంత పనుంది. ఏకేం, వండి పెడ్తే, తింటావ్. ఇటూ నేసే పనేం లేదు కనక—కాస్త అన్నం గంజి పడేస్తున్నా వంచవ్ పైగా.

ధర్మా: (చెవులు మూసుకుంటూ,) చెపుతాను తల్లీ, చెపుతాను. అవతారంగాడు ...అవతారంగాడు ... ముక్కు పొడుం తేవడానికి వెళ్ళాడు.

శాం: ఊఁ. ఇదా సంగతి. ఇందుకా అవతారంగాడు మంచివాడూ, మంచివాడూ అంటున్నది. డబ్బంతా ముక్కుపొడుం, పొగాకు కాడలకే సరిపోయేట్టుంది. స్కూల్లో చేరడానికి వయసు చాల్లేదని రెండు సంవత్సరాలెక్కువ వేయించాడట, రిజిస్టర్‌లో—రెండు సంవత్సరాలు ముందుగానే రిటైర్ అయి కూర్చున్నాడు. సమ్మడీ సంపాదన లేదు, దర్జాలు మాత్రం జాస్తి. అయినా ఈ యింట్లో నీకు వాడు తప్ప మంచివాళ్ళెవరూ కనపళ్ళే దన్నమాట. వాణ్ణి రాని చెపుతా (అంటూ శాంతమ్మ అక్కడి నుంచి చరచరా వెళ్ళిపోతుంది. అవతారం వస్తాడు)

అవ: బాబా! ఇదిగో తెచ్చా బాబా (పై జేబులోంచి ముక్కు పొడుం పొట్లాం పైకి తీస్తాడు)

ధర్మా: వచ్చావ్? కాస్త త్వరగా రమ్మని చెప్పలేదూ! ఇప్పుడెంత రాద్ధాంతం జరుగుతుందో ఏమో.

అవ: యేంది బాబా!

ధర్మా: కాస్త చిన్నగా మాట్లాడరా బాబూ!

అవ: ఏం బాబు? (ముక్కు పొడుం పొట్లాంను ధర్మారావు చేతి కందిస్తాడు.)

ధర్మా: ఏం లేదు కానీ, అమ్మగారిప్పుడే వస్తారు. జాగత్తగా చెప్పు సమాధానం.

అవ: (దీనంగా) నాకు తెల్దా యేంది బాబా.

(శాంతమ్మ ప్రవేశిస్తుంది)

శాం: ఏరా తారం! వచ్చావా? తేసు గదంతా సర్దరా అంటే నువ్వెక్కడి కెళ్ళావ్?

అవ: నే నెక్కడి కెళ్ళా నమ్మగోరూ?

శాం: అదేనమ్మా వాజమ్మా నేనూ అడుగుతున్నది.

అవ: అట్టా బయటి కెళ్ళొచ్చినా నమ్మా.

శాం: ఎందుకు?

అవ: అది కాదమ్మగోరూ! అయ్యగోరూ......

(ధర్మారావు కంగారుగా భయంగా తారం వంక చూస్తాడు. అవతారం ధర్మారావు వంక చూపు మరల్చుతాడు.

శాం: ఊ! త్వరగా చెప్పు.

అవ: ఏం లేదమ్మగోరూ! నాక్కాస్త ముక్కు చూర్ణం కావలిసొచ్చి,...

శాం: పాయ్‌లో చూర్ణం కావలిసొచ్చిందా? అయినా ముక్కు పొడుం నీకా? అయ్యగారికా? (గట్టిగా గదుముతుంది.)

అవ: (అదిరిపడి, భయంతో) అ...అ... అయ్యగారే ఏంపారమ్మగోరూ! (చివరకు నిజం చెప్పేస్తాడు)

శాం: ముక్కు చూర్ణానికి ఏంపాడట ముక్కు చూర్ణానికి ఆయనేమో పంపాడూ నీడేమో వెళ్ళాడు, సరిపోయింది. నా ప్రాణానికిద్దరూ మా బాగా దొరికారు. ఈ సారెప్పుడైనా ముక్కు పొడుం కనీ, పొగాకు కనీ వెళ్ళావో, నీ జీతంలో కత్తిరిస్తా, ఒరేయ్ తారంగా!

కో! అమ్మో

శాం: నీకా అవతారం అని పేరు పెట్టిందెవరురా?

అవ: మా అయ్య సిన్నప్పుడు పెట్టిండండి, బాగుందా అమ్మగోరూ! (మురిసి పోతూ అంటాడు).

శాం: నీ ముఖంలా వుంది. పిలవగానే టైంకు రంఛన్‌గా అవతరించాలని తెలీదూ? అరిచీ అరిచీ నా గొంతెంత పోయిందను కున్నావ్?

ధర్మా: ఇంఫాక్ట్ బుల్.

శాం: ఏవిటి?

ధర్మా: నీకు గొంతు పోవడంలే

శాం: ఏం? నది గొంతే, ఊదుడు గొట్టం ఏం కాదు. (అవతారంతో) అయినా నీ కాయన పనులు ముఖ్యమా నా పనులు ముఖ్యమా చెప్పవేం! నీ కా పేరు పెట్టి నందుకు మీ అయ్య ననాల్లే.

ధర్మా: మరి నీ కాపేరు పెట్టినందు కెవరినాలో.

శాం: చాల్లాల్లే రేయ్ తారం! పోయి ముద్యగది వూడ్చి, శుభ్రంగా కడిగి వుంచు. మా అన్నయ్య వాళ్ళు వచ్చే టైమయింది.

ధర్మా: ఏవిటీ మీ అన్నయ్య వాళ్ళా, వస్తున్నారా?

శాం: ఆఁ! ఎప్పుడో చిన్నప్పుడు చూశారు సూర్యాన్ని. వాణ్ణి చూసి, అల్లుడిని చేసుకోవడానికి వస్తున్నారు.

ధర్మా: ఆరెరె మరి నాకు చెప్పవేలేదే.

శాం: అయినా మీకు చెప్పాల్సిన అవసర మేముంది? (అవతారంతో) వెళ్ళి త్వరగానే చెప్పినపని చెయ్యి.

అవ: సిత్తం (వెళ్ళిపోతాడు. ధర్మారావింకా పుస్తకం చదువుతూండడం చూసి, చేతిలోని పుస్తకాన్ని లాగి, క్రింద గిరవాటేసి లోపలికి వెళ్ళడానికి రెండడుగులు వేస్తుంది అది.)

శాం: మా అన్నయ్య వాళ్ళొస్తున్నారని చెప్పానుగా కొంచెం స్నానం గీటా కానిచ్చు కొని, సిద్ధంగా వుండండి. (వెళ్ళిపోతుంది. ధర్మారావు కుర్చీలోంచి లేచి, క్రింద పడిన పుస్తకాన్ని తీస్తూ.)

ధర్మా: పాపం! కాబోయే ఈ ఇంటి కోడలెంత దురదృష్టవంతురాలో. (ధర్మారావుకూడా నిష్క్రమిస్తాడు.)

(కాసేపటికి శాంతమ్మ హడావిడిగా



తిరుగుతూ, మళ్ళీ స్టేజిమీదకు వచ్చి, గదంతా ఒక్కసారి కలయ జూస్తుంది.)

శాం: (చిరాగ్గా) గదంతా శుభ్రం చెయ్యమని వాడికి చెప్పి గంటయింది. ఇంతవరకూ చెయ్యలేదు. ఇల్లంతా అలావే వుంది. అవతల మా అన్నయ్య వాళ్ళొచ్చే టైం అయింది. ఏలా? (షెల్ఫ్‌లో చిత్తోత్తుగా పారవేసిన సూర్యం పుస్తకాలను చూసుంది. కోపంగా పుస్తకాలు సర్దుతూ,) అయ్యో ఖర్మ పుస్తకాలెలా సర్ది పెట్టుకోవాలో కూడా తెలీదు. పైగా ఏడుస్తున్నాడు కాలేజిలో బి. ఏ. అసలు పుస్తకాలెలా పెట్టుకోవాలో నేర్పని చదువులూ చదువులేనా? అందుకే అన్నా కూడా. మనకీ కాలేజీ చదువులూ వద్దూ, చట్టు బండలూ వద్దూ, హాటవల్ల ప్రయోజనం లేదూ, శుభ్రంగా పెళ్ళి చేసుకొని, ఏదో వో చిన్న వ్యాపారం పెడుతు కోవడం శ్రేష్ఠం. అని చెపితే వింటేనా. (శాంతమ్మ పుస్తకాలను సర్దుతూ వుండగా, ఒక పుస్తకంలోంచి కొన్ని కాగితాలు ఇంక్‌తో వ్రాసి వున్నవి క్రింద పడతాయ్, అవి ఏమిటా అని చూస్తుంటే శాంతమ్మ. అదిరి పోతుంది. కంగారు పడుతుంది. పెద్దగా చదువుతుంది.)

ప్రియమైన కమలకు,

ప్రేయసీ! నీవు లేని జీవితం అర్థ రహితం. నిన్ను నేను గాఢంగా ప్రేమిస్తున్నాను. నిన్ను చూసిన క్షణం నుంచి నామనసు మనసులో లేదు. నీ దోరనైన వోరచూపులు నన్ను నీ వశం చేసినయ్, నాకు ప్రేమభిక్ష ప్రసాదించి, నన్ను నీదరికి చేర్చుకో.

రేపు సాయంత్రం ఐదు గంటలకి పార్కులో నీకోసం ఎదురు చూస్తుంటాను. తప్పక కలుస్తావ్ కదూ! ఏమంటావ్ రిప్లై చాలా జాగ్రత్తగా ఇవ్వు...మా అమ్మ కంట బడిందా, మన పని గోవిందా అసలే మా అమ్మ బ్రహ్మరాక్షసి. మరివే వుంటా టా టా!

నీ సూర్యం.

(ఉత్తరం చదివిన శాంతమ్మకు కోపం తుక తుక లాడుతుంది.)

శాం: ఊఁ నా. వద్దన్నకొద్దీ కాలేజీలో ంది ఇలాంటి పనులు చేయడాని కన్నమాట. ఇంటికిరా చెపుతా. ప్రేమలో పడ్డావ్!? (భర్త నుద్దేశిస్తూ) ఏమండోయ్! చూశారా నీ సుపుత్రుడు చేసిన ఘనకార్యం.

ధర్మా: (లోపలి నుంచి వస్తూ) అబ్బబ్బ. ఎందుకే అలా గొంతు చించు కుంటావ్? కాస్త చిన్నగ మాట్లాడలేవూ? అంతా సూర్పణకే. ఏవిటి?

శాం: 'ఏవిటి' అని చిన్నగా అంటారేం? అవతల కొంపలంటుకు పోతూంటే.

ధర్మా: అరెరె. కాస్త చిన్నగ మాట్లాడమంటూంటే.

శాం: ఏం? మీ గూబలేమన్నా పగు లున్నాయో? ఇంకెంత చిన్నగ చెప్పాలేం?

ధర్మా: ఆ! ఆ! నా గూబలకేం ఖర్మ, నీ రంకెలకా పైనున్న పెంకులు కూడా అప్పుడప్పుడు పగిలిపోతూంటే. కాస్త తగ్గించు స్వరం.

శాం: సరేలే. స్వరం తగ్గించాలట స్వరం. అందుకే వాడలా తయారయ్యాడు. అన్నీ అబ్బ పోలికలూ, అబ్బ గుణాలు.

ధర్మా: నా పోలికలూ, నా గుణాలూ కాబట్టే అంత నమ్రత. అంత వినయం, విధేయత అబ్బినయ్, వాడికి. నీ పోలికలూ నీ గుణాలూ రాకుండా వుంటే సరి, సంతోషించొచ్చు.

శాం: ఊఁ. ఇక సంతోషించుదురు గానిలే. అసలు వాణ్ణి ఆడవాళ్ళు, మగ వాళ్ళు కలిపి చదివే కాలేజిలో చదివించ వద్దని చెప్పానా? మొదటే వింతో మొత్తు కున్నానా? అయినా వింటేగా. అబ్బ 'ఊ' అన్నాడు, కొడుకు 'ఆ' అన్నాడు, సరి పోయింది. ఆ కాలేజిలోనే చేరాడు. కొంప ముంచాడు. రానీండి చెపుతా.

ధర్మా: అబ్బబ్బ. అసలేం జరిగిందో చెప్పకుండానే ఏవిటో ఆ పొలికేక?

శాం: ఇప్పుడు నే చెప్పి, మీరు వింటే ఏం బాగుంటుంది? వాడు వచ్చింతరువాత. వాడు చేసిందేవిటో తెలుసుకుని, జరగ బోయేదేవో కళ్ళారా చూసి, అప్పుడు సంతోషిద్దురుగాని. వాణ్ణి రానీ. వచ్చే వారమే వీడికి నా మేనకోడలితో జత కట్టిచ్చి పారేస్తా. పీడా విరగడౌతుంది.

(శాంతమ్మ కోపంగా లోపలికి వెళ్ళాక వుంటే,)

ధర్మా: అదికాదే. కాస్త విదానించు. (అంటూ శాంతమ్మవెంట వెళ్తాడు)

[సూర్యం చేతిలో పుస్తకాలతో ప్రవేశిస్తాడు. టకప్ అప్, టైకట్టి బూట్‌తో ట్రిమ్‌గా వుంటాడు]

సూర్యం: (వస్తూ) అమ్మా! కాఫీ. (తెరవెనుక శాంతమ్మ కేకలు విని) ఏదో కారాలూ, మిరియాలూ నూరుతున్నట్టుందే అసలీ యింట్లో రోజుకు అధమం అరవసార్లైనా మిరపకాయలు, మిరియాలు నూరడం అమ్మకలవాటేగా. హు అలాటప్పుడు ఈ రోజుమాత్రం వింతేముంటేలే. అసలు అమ్మ అంటే—అమ్మ బాబోయ్. అమ్మగారు. శాంతమ్మ కాదురా బాబూ కాంతమ్మ: సూర్యకాంతమ్మ (జేబులోంచి ఇన్‌లాండ్ లెటర్ తీసి, సంతోషంగా చదవడం మొదలుపెడ్తాడు.)

ప్రియమైన సూర్యంకు,

సూర్యం: ప్రియమైన సూర్యంకు. (సంతోషంగా అనుకొని, ఉప్పొంగిపోతాడు)

నువ్వు నన్నెంతగా ప్రేమిస్తున్నావో నాకు తెలుసు. కాని, నేను నిన్నంతకన్నా వెయ్యిరెట్లు ఎక్కువగా ప్రేమిస్తున్నాను. నీవు లేనిదే ఒక్క క్షణం కూడా ఉండలేక పోతున్నాను. మన సంగతంతా మా యింట్లో చెప్పి, మన పెళ్ళికి ఒప్పిద్దామని ప్రయత్నించాను.

సూర్యం: (లెటర్ చదవడం ఆపి,) ఎంత మంచిదానివి కమలా. ఊఁ ప్రయత్నించి ?

(లెటర్ చదువుతాడు.)

కానీ, కథ అడ్డం తిరిగింది. (నిరుత్సాహపడ్తాడు) నన్ను గట్టిగా నాలుగు చీవాట్లు పెట్టారు. మన పెళ్లి మా నాన్నకు ఇష్టమే. కాని, మా అమ్మకు నచ్చలేదు. మీరే నా దైవం అని చెప్పాను. ప్రాధేయపడ్డాను. బతిమాలాను మా అమ్మ మనసు కరుగలేదు.

(లెటర్ చదవడం ఆపుతాడు)

సూర్యం: హు. అమ్మంటే అమ్మ బొమ్మ. మీ నాన్న కిష్టమైనపుడు మీ అమ్మ కెందుకు కష్టం ?

(మళ్ళీ లెటర్ చదువుతాడు)

మీ అమ్మగారు. అంటే అత్తగారు చాలా దురుసు మనిషట.

(లెటర్ చదవడం ఆపి,)

సూర్యం: అవును కమలా! మీ అమ్మ నిజాన్ని గ్రహించింది. మా అమ్మ నిజంగా రాక్షసి కాకపోయినా రాక్షసే.

(ఉత్తరంలోకి చూసి,)

నిన్ను పెళ్ళి చేసుకుంటే మీ అమ్మవల్ల నేను చాల కష్టాల పాలౌతానట.




"బరకగా ఉండే
పాత కాలపు
పళ్ల పొడులు
మీ చిగుళ్లకు పళ్లకు
చెరుపు చేస్తాయి...!"

# కాల్గేట్ టూత్ పౌడరుతో మీ చిగుళ్లను, పళ్లను కాపాడు కోండి. చెడు శ్వాసను అరికట్టండి !

పాతకాలపు బరకగా ఉండే పళ్ల పొడులు మీ చిగుళ్లకు, దంతాలకు చెరుపు చేస్తాయి, పళ్లపైనుండే ఎనామెలును అరగదీస్తాయి. కాల్గేట్ టూత్ పౌడరు అతి మెత్తగా ఉంటుంది. దాని లోని నునుపు నిచ్చు పదార్థం మీ పళ్ల మీది పాచి పొరలను తొలగిస్తుంది. వాటిని తెల్లగా శుభ్రంగా చేస్తుంది. అది మీ చిగుళ్లను మృదువుగా తోముతుంది. కాల్గేట్ లోని పుష్కలమైన నురుగు నిచ్చే చర్య పళ్ల సందుల లోనికి చొచ్చుకొనిపోయి చెడు వాసనను, దంతక్షయ కారకములైన సూక్ష్మ క్రిములను తొలగిస్తుంది. అందువల్లనే, కాల్గేట్ టూత్ పౌడరు చెడు శ్వాసను తక్షణమే అరికట్టి, దంతక్షయమును నివారిస్తుంది. దాని వల్లనే, ఉల్లాసకరమైన రుచిని మీరెంతో మెచ్చుకుంటారు కూడా!

...పొదుపైన
అధునాతన దంత సంరక్షణ
ఉండగా, పాత కాలపు
పళ్ల పొడి వాడటం దేనికి!

మీ కుటుంబం కోసం,
ఎకానమీ సైజు కాల్గేట్ టూత్
పౌడరు కొనండి ఈ నాడే!
నెలల తరబడి వస్తుంది
దొరక డబ్బా!







SP. G. 19 TL.

(చదవడం ఆపి.)

సూర్యం: కాని, నిన్నిలా కష్టపెట్టలేను కమలా. నిన్ను పువ్వుల్లో పెట్టి పూజిస్తా, నా మాట నమ్ము.

(ఉత్తరంలోకి చూసి,)

అయినా సరే వచ్చేను, మా అమ్మ నన్ను చాల బాధించింది. మా నాన్న అడ్డు చెప్పారు. కాని, మా అమ్మ ముందు మా నాన్న మాటకు విలువ లేదు.

(చదవడం ఆపి)

సూర్యం: అమ్మ మీ అమ్మ మా అమ్మ ఎలా కాదంటారో చూస్తా. ఈ దెబ్బతో అమ్మ దురుసుతనం దెబ్బకు వదలాలి. 'అమ్మ' అంటే కరుణామయి, ప్రేమస్వరూపిణి అంటారే ఇదేనా? అసలు అన్న వాడిని అనుకోవాలి. ఈ పెద్దవాళ్ళకున్న రోగమే యిది. చక్కగా, హాయిగా, ప్రేమించుకున్నవాళ్ళని పెళ్ళి చేసుకోనివ్వరు. పైగా వీళ్ళే అసలు జరిగేక ముందు రిమ్మతెగులు తెచ్చి, ఇరవయ్యవ సంవత్సరంలో వుండగానే ప్రారంభిస్తారు 'పెళ్ళి చేస్కోరా నాయనా, నా కొండ కదూ, నా బంగారు తండ్రి కదూ' అంటూ ఛీ ఛీ. ఇందుక్కాదు మ్యాన్ మాగజైన్స్‌లో న్యూలీ మేరీడ్ కపుల్స్ ఆలా దేబిముఖాలు వేస్కొని వుండేది. చెప్తాను, లోకంలో వున్న అమ్మలందరికి ఒకేసారి బుద్ధి చెపుతాను. నా సంగతింకా తెలీదు వాళ్ళకి. భార్య చెప్పుచేతల్లో వుండే భర్త అందరికీ నోళ్ళు తెప్పిస్తాను కమలా! నీతో నా పెళ్ళి కానివ్వు వచ్చేది కదూ మీ అమ్మ ఎలా కానివ్వదో చూస్తా. మీ అమ్మ చేతుల్లోంచి నిన్ను అంతెంతంత లాగి నీ మెడలో మరీ వేస్తా నా మూడు ముళ్ళు. అసలు మనిద్దరి మనసులు కలిసిం తర్వాత ఆ బ్రహ్మదేవుడు మాత్రం ఏం చేస్తాడు? ఈ కాలపు యువతీ యువకులింతేలే. పోనీలే, ఒకరి ప్రేమ నొకరు అర్థంచేసుకోలేని పాపం ముసిల్లాలు అని పూర్యంటాడు. మధ్యలో ఆ బ్రహ్మదేవుడిచేత సృష్టించబడిన ఈ అమ్మా నాన్నల...ఆహా—అమ్మల కెందుకో గొడవ పెత్తనం. హు.

(ఉత్తరంలోకి చూసి.)

సూర్యం! వచ్చేవారం రిజిస్టర్ మారేజ్ చేసుకుందాం.

(చదవడం ఆపి, ఆనందంగా,)

# ప్రేమ

సూర్యం: కమలా! రిజిస్టర్ మారేజికి సిద్ధమేనా! నా మీద నీ కెంత ప్రేమ.

(ఉత్తరంలోకి చూసి,)

అనుకున్నాను.

(చదవడం ఆపి.)

సూర్యం: (నీరసంగా) అనుకున్నావా.

(మళ్ళీ ఉత్తరంలోకి చూసి,)

కాని...అది సాధ్యం కాదు సూర్యం. నన్ను ఇల్లు కదలనివ్వడంలేదు. మా అమ్మ మనసు మారడం చాల కష్టం. ఈ ఉత్తరమైనా ఎలాగో మా తమ్ముడిచేత పోస్టు చేయిస్తున్నాను. ఆమె మనసు నా బ్రహ్మదేవుడు కూడా మార్చలేడు. దయచేసి నన్ను మర్చిపో. నన్ను క్షమించు సూర్యం.

ఇట్లు,
కమల.

(ఉత్తరం వంక మరోసారి చూసి,)

సూర్యం: దయచేసి నన్ను మర్చిపో, హు. ఎంత తేలిగ్గా అన్నావు కమలా, ఒకరి కర్పించిన మనసు మరొకరికి కర్పించడం సాధ్యమా కమలా? అవసరానికి బదిలే వాళ్ళకు ఇచ్చి పుచ్చుకోవడానికి మనసు మట్టిబొమ్మ కాదని తెలీదూ!'

'సూర్యం! నా పెళ్ళి నీతోనే జరగాలి, లేకపోతే నాకసలు పెళ్ళేలేదు.' అన్నావే, మీ అమ్మా నాన్నలు అయిష్టం అయినా నన్నే పెళ్ళాడతానని మన తొలిప్రేమ రోజుల్లో అన్నావే. గాలిలో కలిసిపోయాయా కమలా ఆ మాటలు? 'నువ్వే నా ప్రాణం. నువ్వు లేనిదే నాకీ లోకం లేదు' అని ఒకనాడు పూవులు విసురుతూ పిచ్చిగా అన్నావే. హు, ఎంత కరుణారహితులు కమలా మీ తరుణులు. అందుకే అన్నాడో మహానుభావుడు. 'క్షణక్షణముల్ జవరాండ్ర చిత్తముల్' స్త్రీలు చపలచిత్తులు అని. కమలా! నేను లేని లోకం నీకు లోకంగా అనిపించినప్పటికీ, నీవు లేని జీవితం నాకు జీవితంకాదు. ఇక నాకీ జీవితంమీద విరక్తి పుట్టుకొస్తుంది. నేను ఛస్తాను. కమలా నేను ఛస్తాను. (మళ్ళీ లెటర్ చూసి) ఊఁహు. నేను చావను కమలా, నేను చావను. నీకోసం బ్రతికే వుంటాను మీ అమ్మ మనసు మారడం కష్టమన్నావు కదూ. ఎలా మారదో చూస్తా. దెబ్బకు దెయ్యం వదిలిస్తా. నిన్ను దక్కించుకుంటాను కమలా. నిన్ను నాదాన్ని చేసుకుంటా. కలిసిన మనసుల నెవరూ విడదీయలేరు కమలా. ఇదిగో, ఇప్పుడే వస్తున్నాను. నీ దగ్గరకే వస్తున్నాను. అమ్మా! అమ్మా! (పెద్దగా ఆవేశంగా అరుస్తాడు)

[ఇదంతా శాంతమ్మ వాకిటనుంచి వింటూ తల వూపుకుంటూ పప్పుగుత్తి, వంటగదికి వెళ్ళిపోతుంది. అవతారం ప్రక్కగదిలోంచి వస్తాడు]

అవ: ఏంటి బాబూ ఆ ... కేకలు, ఇల్లు పగిలిపోయేట్టు?

సూ: అవతారం! అమ్మ యేం చేస్తోంది? (కంగారుగా అడుగుతాడు)

అవ: ఏమో. నాకు తెల్దు బాబూ.

సూ: అమ్మనడిగి నాన్న కాఫీ పట్టా.

అవ: అమ్మగారేటోయ్. అమ్మగోరందరి మీద చిరచిరలాడతండారు బాబూ ఈ టయాన నేనడిగినానంటే నన్ను పాయ్‌తో పొడతారు. మీరే పోయడుగండి.

సూ: నాన్నగారేం చేస్తున్నారు?

అవ: తలకాయనొప్పిగా పడుకున్నారు, లోన.

సూ: ఊఁ, అయితే [illegible] కాఫీ తేవెంటావ్.

అవ: ఏమో బాబోయ్, నా వల్లకాదు బాబూ (వెళ్ళిపోతాడు)

సూ: హాఁ. (నిట్టూర్చి, కుర్చీలో కూర్చుంటాడు.)

[శాంతమ్మ పప్పుగుత్తితోసహా ప్రవేశిస్తుంది.]

శాం: (సూర్యం నుద్దేశించి) ఏం నాయనా అయిందా [illegible] కాలేజీకి?

సూ: (నిభాయించుకోకుండా), అమ్మా! కాఫీ (గారాంగా పిలిచి, అంతలోకే పప్పుగుత్తి పట్టుకొనివున్న తల్లిని చూసి, భయంగా). ...అ...అయిపోయిందమ్మా.

శాం: అ... ఇక నువ్వెప్పుడూ అలా పిలవకు. అది సరే. పొద్దుటినుంచి భోజనం ఈ వ్యవహారం సాగుతున్నది? పద. నాతోటి పోదాం. చెడు సహవాసాలు నడవనీకు. దాని కాళ్ళు, ఇలాంటివి నాయనా అందా నీ పెళ్ళా విరగ్గొడతా. ఊఁ పద.

సూ: ఎక్కడికి?

శాం: ఇంకా మాట్లాడతావా రోజూ, ఏమీ తెలిని పండగనాటిలా.

సూ : ఏముంటుందే?

శాం : ఏమయింటావా! అర్థంకాలా? అర్థమయేట్లు చెపుతాను పద. అయ్యా ముఖం చూడు. మార్యం అట మార్యం. కొలిచి పోతున్నాడు.

సూ : నాన్నవద్దన్నా వినకుండా, వాన్నతో పోట్లాడి, నానాగందరగోళంచేసల్లా మవ్వు పెట్టిన పేరేనటకదే. నాన్న చెప్పాడులే.

శాం : చెప్పాడూ!? చెప్తాడు. చెప్పడా మరి. ఒకళ్ళమీద చాడీలు చెప్పడంలో మాత్రం దిట్ట మీ అయ్య. అవును. నీకా పేరు నేనే పెట్టాను. బుద్ధి గడ్డి తిని పెట్టాను. ఇంత భండారపు వాడివౌతావని కలలోనైనా అనుకున్నానా! ఇప్పుడు మాన్మ వ్వాగ పేరుకు తగ్గట్టిలా వెల్గుతూ మా జీవితాల్నిలా వెలిగిస్తున్నావో—ఏవాళ్ళమంచి నీకూ దానికీ సంబంధం?

(శాంతమ్మ మార్యం జుట్టు పట్టుకొని వూపుతూ, దాని కనుగుణంగా పవ్వగుత్తిని వూపుతూ కోపంగా అడుగుతుంది)

సూ : అమ్మోయ్! (బాధగా అంటాడు)

శాం : ఏమ్మా ఏం అంత బాధగా వుందా? ప్రాపిపప్పుడనిపించలా ఈ బాధ?

సూ : అబ్బబ్బ. బాధకాదే. నా క్రాప్ చెడిపోతుంది. (మార్యం తల్లి చేతిలోంచి జుట్టు వదిలించుకుని, తన చెవినందించి, జేబులోంచి దువ్వెన తీసి, తలదువ్వుకుంటూ నవ్వుతూ అంటాడు) నా క్రాప్ అంతా చెడిపోయింది కదే.

అవ : (వచ్చి) అమ్మగోరూ! గది కడిగి, అంట్లుకూడా తోమేసినా. అటవెక్కడపెట్టమంటారు?

శాం : నా నెత్తిమీద.

అవ : పిత్తం (వెళ్ళబోతాడు)

శాం : ఒరేయ్! ఎక్కడికి?

అవ : తమరు అంట్లని...

శాం : ఊం. అంట్లని? ముఖం చూడు పిడక ముఖం, నువ్వు వెళ్ళి, తలుపుతెరిచి, వంటగదిలోవున్న షెల్ఫులో సర్దిపో. తెలివి తక్కువదద్దమ్మ (తాళాలు విసిరేస్తూ అంటుంది. మార్యం మద్దెలించి) ఏం నాయనా! అది లేకపోతే నువ్వు బతకలేవ్? అంత యిదిగా ప్రేమిస్తున్నావా. నీమీద పోరమాపుడు వినరుతుంది, దానిబుద్ధిపిక్క

వినతే అదే పార్కులో విరుగబడిలకు కలుస్తుందిటా. పది నాయనావద, పార్కుకి పోదాం. కలుసుకుంటారుగాని దాన్ని ప్రేమ, సినిమా ప్రేమ ఒకసారి దానికారుస్తాను. పార్కు దానికి లేకపోతే సరి. దాని తల్లిదండ్రులు కైనా ... ఒప్పుకుంటుందా, ...







దీర్ఘ రోగులకు
ఉత్తమ వైద్యము
నపుంసకత్వము, శుక్ల నష్టము, స్వప్నదోషము, అనంతృప్తి, స్తబ్దనము, (దమ్ము), బోధ కాళ్ళు, చెవుడు, కడుపునొప్పి, దమ్ము, చర్మ వ్యాధులకు పోస్టలు ద్వారాకూడా వైద్యము చేయబడును.
శ్రీ బాలాజీ వైద్యశాల. డా: పి. కుమారస్వామి
మెయిన్ టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ 551.
బ్రాంచి 9—డి, బాజీ స్ట్రీట్, మద్రాసు—17.



తామర (ఎక్జిమ)


అమోఘంగా,
అతి శీఘ్రంగా
ఉపశమింప చేయుటకు.
అమృతాంజన్
డెర్మల్
ఆయింట్మెంటు
వాడండి
ఇంకా ఇలాంటి ఇతర
చర్మవ్యాధులు—
తామర, గజ్జి, పాదాల
పాకుడు పుండ్లు వగైరాలకు
కూడా ఈ మందు
అమోఘంగా పనిచేస్తుంది.
దీనిని వాడుట మొదలు
పెట్టగానే గుణం తెలుసు
కొనగలరు.
EDS ADO 1922 TE


ప్రేమ

ప్పుడొస్తులోవుంచాలి అయ్యో నా తెలివి తెల్లార. ఏలావుంటుంది, దాని తల్లోక యిడిపిందర్లే వుంటుంది, కూతరేమో తల్లినే మించి యిడిపి కూర్చుంది. ఊఁ, అయితే చివరకు వన్ను బ్రహ్మరాక్షసిని చేశావన్న మాట.

మా : పొద్దుటిపూ చేశానే. నువ్వుచెప్పే దెవరి సంగతో? నాకంతా అయోమయంగా వుంది.

శాం : వుంటుందిరా వుంటుంది. అసలాడాళ్ళకి చదువుందనవసరం అనేది అందుకే మరి ఈ కాలేజి అబ్బాయిలు బరితెగించి కొట్టు కుంటున్నాయ్యిరా. బరితెగించి కొట్టుకుంటున్నాయ్.

మా : అమ్మా ! అమ్మోయ్ ! కాస్త చిన్నగ మాట్లాడవే. మీ ఇంట్లో వున్న రాధ విని, ఈ సంగతి రేపు కాలేజిలో ఏకిందంటే—కాలేజి నారీమణులంతా కలిసి మనింటిమీద దాడిచేసి, మన ప్రాణంతీస్తారు. ఆ తరువాత ఏం చెయ్యలేను.

శాం : ఏవిటెరా నా యింటిమీదపడేది: రమ్మను. నారీమణులట నారీమణులు. వరాలు పీకి పారేస్తా. ఇంతకి ఏవిటెరా అది?

మా : ఇంతకీ నీవేది సంగతే నువ్వు మాట్లాడేది?

శాం : అదేరా. క...మ...పి పి దాని పేరు వుచ్చరించడానికికూడా నాకు చీదరేస్తుంది.

మా : అయితే గమ్మున వూరుకో (స్వగతంగా వెళ్ళబోతాడు)

శాం : ఒరేయ్ మూర్ఖుడా ! గుర్తులేదూ! మూడురోజులు కూడులేకుండా మాడ్చా.

మా : అబ్బబ్బ నీతో పెద్ద గొడవైపోయింది. అసలు సంగతేమిటో నాకు తెలియటంలేదు.

శాం : అదేరా. ఏవిటెకు నువ్వు ప్రేమలేఖ వ్రాసింది?

మా : ప్రేమలేఖా? నేనా? నేనెవ్వరికీ వ్రాయలేదే. ఏమో నాకు తెలీదు.

శాం : నీకు తెలీదు?

మా : ఊహూ. తెలీదు.

శాం : నాకు తెలుసు.

మా : అబ్బబ్బ నాకు తెలియటంలేదంటే ఏడ్చులా పట్టుకు వదలవే.

ధర్మా : (లోపలినుంచి వస్తూ,) తెలిస్తే చెప్పరా. శిక్ష తగ్గుతుంది. దీని గోల కూడా వదుల్తుంది.

మా : (దిగులుగా) నాన్నా ! నువ్వు కూడా అమ్మ పార్టీయేనా. నాకు తెలీదూ అంటుంటే నన్నెందుకింత బలవంత పెడ్తారు?

ధర్మా : అది కాదురా

మా : ఏదీకాదు. నిజంగా నాకు ప్రేమలేఖ సంగతేం తెలీదు నాన్నా. నామాట నమ్మండి.

(అవతారం ప్రవేశిస్తాడు. తాళంచెవి శాంతమ్మ కిచ్చివేస్తాడు)

ధర్మా : అయితే మరెందుకే వాణ్ణలా వత్తిడి చేస్తావ్?

అవ : పోనీండమ్మగోరూ. ఏదోపిల్లోడు పెద్దోలం మనం సరుదుకుపోవాలి.

శాం : మర్ని నోరుమూయ్యవోయ్. పెద్ద చెప్పొచ్చావ్.

అవ : చిత్తం.

శాం : రేయ్ మూర్ఖంగా ! నీకు ప్రేమలేఖ సంగతి నిజంగా తెలీదూ?

మా : (పూర్తిగా విసిగి) అబ్బబ్బ తెలీదు తల్లోయ్ ! నాకేంతెలీదు బాబోయ్ !

శాం : అయితే దీనికేవిటి సమాధానం (అంటూ తనంతకు ముందు మూర్ఖం పుస్తకంలో చూసిన కాగితాలమతెచ్చి మూర్ఖం ముందు విసరేస్తుంది. మూర్ఖం అయోమయంగా వంగి, అందుకుంటాడు. చదవడం పూర్తిచేసి, నవ్వుతూ వుంటాడు. శాంతమ్మ పరిస్థితి అర్థంకాక ఆశ్చర్యంగా చూస్తుంది. ధర్మారావు, అవతారంకూడా మూర్ఖంవైపు అయోమయంగా చూస్తూ వుంటారు)

శాం : ఏందుకురా అలా నవ్వుతావ్? పిచ్చి లేదూ!?

మా : అందుకే పిచ్చి. అమ్మోయ్ ! అంతా చదవకూడదటే. ఈ ప్రేమలేఖ సంగతంతా నీకు పూర్తిగా తెలిసేది.

శాం : (నోరు నొక్కుకుంటూ) హవ్వ హవ్వ సిగ్గులేక పైగా అంతా చదవమంటున్నావా. శివ శివా. నాకే చెపుతోందు కీ ఒరేయ్ భగవంతుడా.'

(ఆ మాటలకు మూర్ఖం తల వచ్చి

ప్యాయిని పెంచుతాడు)

శాంత : ఏం. అలా నవ్వుతావ్, నకి లీమ్నవ్వు గడిదలా. (కోపంగా అంటుంది. ఇంకా నవ్వుతాడు, మూర్యం)

శాం : ఊం. ఇంకావనోయ్. నవ్వుతుంది పేడ ముఖం.

ధర్మా : వాడి ముఖంకేమే. కొన్ని అద్దంలో చూస్కో. ఎవరిది పేడ ముఖంలా వుందో తెలుస్తుంది.

మూ : ఏం లేదమ్మా. ఇది నేనో అమ్మాయికి వ్రాసిన ప్రేమలేఖ కాదు. మా కాలేజి మాగజైన్ బోర్డువాళ్ళు మాగజైన్‌కు కధలు వ్రాసిచ్చే వాళ్ళను వ్రాసిమ్మన్నారు, నేనూ ఒకటి వ్రాశాను. ఆ నాకధలో ప్రేయసికి ప్రియుడు వ్రాసే లేఖ ఇది. ఈ కాగితాలు ఆ పుస్తకంలో వుండే, పొరపాటున నీ కళ్ళబడినయ్. నా ఖర్మకాలి, కధ మొదలుపెట్టడం పెట్టడం ప్రేమలేఖతోనే మొదలు పెట్టాను. ఇంకేముంది. నువ్వేమో తరువాతి కాగితాలేం చూడకుండా నామీద దీపావళీ ఔట్‌లాగ విరుచుకుపడ్డావ్. కావాలంటే మొగతా కధ చదువ్. (కాగితాలు తల్లి కందిస్తాడు)

శాం : (మిగిలిన కాగితాల వంక పరిశీలనగా చూసి) హోరి పిడుగా (అంటుంది).

మూ : నిజం తెలుసుకోకుండానే వింతా ర్భాటం చేశావమ్మా అందుకే అంత తొందరపాటెప్పుడూ తగదన్నా.

శాం : హు. ఆఘోరించావ్‌లే.

ధర్మా : (హుందాగా మీసాలు మెలి వేస్తూ) వాడు నా కొడుకే.

శాం : నడేసి పంబడం. అయితే ఉత్తరం క్రింద నీపేరెందుకు వ్రాశావ్‌రా గాడిదా.

మూ : అమ్మా ! కమలం దేనిచేత వికసింపబడుతుంది? సూర్యుని చేత. అవునా ? నేను వ్రాసిన కధలో నాయకా నాయికలు ఒకరి నొకరు ప్రేమించుకుంటారు కాని, నాయకుని తల్లి—అచ్చం నీలాంటిదేననుకో. వాళ్ళ పెళ్ళికంగీకరించక. వాళ్ళిద్దరి మధ్య విలంగ 'వాంప్' అయి కూర్చుంటుంది. విలా అయితేనేం. చివరకు వాళ్ళిద్దరూ పెళ్ళి చేసుకుంటారు. నాయకుని వలన నాయిక ఆనందం వికసింపబడుతుంది. అందుకే నాయకునికి సూర్యం, నాయికకు కమలం అని పేర్లు పెట్టాను ఇప్పుడు తెలిసిందా? అదీగాక, ఏదో వ్రాయక వ్రాయక కధ వ్రాశాను కదా. నేను వ్రాసిన కధలో



1. పోలియో 2. పక్షవాతము 3. కండరముల బలహీనత. 4. మానసిక మాంద్యము 5. చెవి, కన్ను, మాటలలో దోషము. 6. నొప్పులు (నడుము నొప్పి, కీళ్ళ నొప్పి, తుంటినొప్పి వగైరా.)

వ్యాధి పీడితులు తమ వ్యాధులకు మా కవిరాజ్ జీతో సంప్రదించవచ్చును. వీరు ఎం.ఏ., భిషగాచార్య ధన్వంతరి పట్టములు గలవారు. అమెరికాకూడా వెళ్ళివచ్చారు. వీరు ప్రధాన వైద్యులు, ఆర్యావర్త పోలియో ఆశ్రమ్, న్యూఢిల్లీ—110015. (ఢిల్లీలోను & మహారాష్ట్రలోను పార్టు 1 నందు రిజిష్టరైనది )
బొంబాయి: 12—9—73 & 13—9—73 ఉ. 9 నుండి 12 & మ. 2 నుండి 4—101/3, నవజీవన్ సొసైటీ, లామింగ్టన్ రోడ్. * పూనా: 14—9—73 ఉ. 9 నుండి మ. 1—గుల్మొహర్ హోటల్, కానాట్ రోడ్, ఫోన్: 23545. * అహమద్ నగర్ : 15—9—73 ఉ. 9 నుండి మ. 1—అశోక్ టూరిస్టు హోటల్, కింగ్ రోడ్, ఫోన్: 901. * గుల్బర్గా: 16—9—73 ఉ 9 నుండి మ. 1— మోహన్ లాడ్జి, మిల్ రోడ్, ఫోన్: 294. * హైదరాబాదు : 17—9—73 ఉ. 10 నుండి సా. 3— తాజ్ మహల్ హోటల్, కింగ్‌కోఠి రోడ్, ఫోన్: 40181. * విజయవాడ : 18—9—73 ఉ. 9 నుండి మ. 12 & మ. 2 నుండి సా. 3 — మాడరన్ కేఫ్, గవర్నరుపేట, ఫోన్: 4532, * విశాఖపట్నం : 19—9—73 ఉ. 9 నుండి 12 & మ. 2 నుండి సా. 3—హోటల్ పూటి, డాబా గార్డన్స్, ఫోన్: 2493. * రాజమండ్రి: 20—9—73 ఉ. 9 నుండి 12 & మ. 2 నుండి సా. 3—శాంతి నివాస్, మెయిన్ రోడ్, ఫోన్: 267. * వెల్లూరు : 21—9—73, ఉ. 8 నుండి మ. 12 — శ్రీ కోమల లాడ్జి, జన్నలగడ్డవారి వీధి, ఫోన్ : 376. * మద్రాసు : 22—9—73 ఉ. 9 నుండి మ. 12 & మ. 2 నుండి సా. 4—ఉడ్‌లాండ్స్ హోటల్, 1/23, ఎడ్వర్డు ఎలియెట్స్ రోడ్, మైలాపూరు, ఫోన్: 83111. * త్రివేండ్రం. 27—9—73, ఉ. 9 నుండి మ. 1— హోటల్ అరిస్టో, సెంట్రల్ స్టేషన్ దగ్గర. ఫోన్: 2600. * మంగుళూరు : 2—10—73 ఉ. 10 1 & మ. 3 నుండి సా. 4 — ఉడ్‌లాండ్స్ హోటల్, జ్యోతి థియేటర్ రోడ్, ఫోన్: 4411. * బెంగుళూరు : 5—10—73 ఉ. 10 నుండి నుండి సా. 4 — మద్రాసు ఉడ్‌లాండ్స్ హోటల్, 5, సంపంగి ట్యాంక్ రోడ్, ఫోన్: 74111. * దావనగిరి: 6—10—73 ఉ. 9 నుండి మ. 1—దుర్గా హోటల్, ఫోన్: 27. * హుబ్లీ : 7—10—73 ఉ. 8 నుండి 12 & మ. 2 నుండి సా. 3—అశోక హోటల్, లిమిగ్టన్ రోడ్, ఫోన్: 2271.

సంప్రదింపు ఫీజు రు. 35/—. ట్రీట్‌మెంటు చార్జీలు అదనం.

ARYAVARTA POLIO ASHRAM, ARYAVARTA BHAWAN
79-E, Kirti Nagar, New Delhi—110015.
Phone: 584344, 585635. 589319. Grams: "Poliocure".
Bombay Clinic · Room No. 1, 1st Floor, 3, Naviivan Colony, Lamington Road. Bombay-400008
New Delhi Clinic:109/27,Barakhamba Road,New Delhi-110001
నందు 73 సెప్టెంబర్ తరువాత తెరువబడును.

కవిరాజ్ ఓంప్రకాశ్, ఎం.ఏ., భిషగాచార్య ధన్వంతరి వారి సచిత్ర ప్రచురణపుస్తక "Poliomyelitis and Ayurveda" అను గ్రంథం ధర ఇంగ్లీషు : రు. 8.50, హిందీ రు. 8—00. Polio and Myopathy Rs. 2/-, Health Rs. 2-50
Physiotherapy, Electrotherapy, Nature cure విధానములకు
గమనిక :— సంప్రదింపులు హిందీ లేక ఇంగ్లీషు.

# ప్రేమ

హీరోకి హాస్యం పెట్టుకుంటూ బాగుంటుం దనుకున్నాము, పెట్టాను. అంతేగాని, ఇంట్లో ఇలాంటి పెదర్ ... అహా వాతావరణం ఏర్పడుతుందని నాకేం తెల్సు?

శాం : (తల వూపుతూ) వారేయ్ మార్యంగా! చింత బాగా కల్పించావ్‌రా కథ, తియ్యరా జేబులోంచి, దాం దగ్గర నుంచి వచ్చిన వుత్తరం నన్నే మభ్య పెడదామనుకున్నావ్? ఊఁ. అయితే అది కూడా తెచ్చింది వుత్తరం వ్రాసిందన్నమాట

మా (వినుగ్గా) వుత్తరం ఏవిటే మళ్ళీ

శాం నోర్మూసుకొని, దమ్ముంటే వుత్తరం బయటకు తియ్యరా నాయనా

(జేబులోంచి వుత్తరం అయోమయంగా తీసి, తర్జిస్తాడు, మార్యం శాంతమ్మ చదువుతుంది)

(ప్రియమైన ధర్మారావు బావకు,

బావ మీద రంగనాథం వ్రాయునది ఏమనగా, ...

శాం (చదవడం ఆపి) ఈ వుత్తరం నీ జేబులో కెందుకుందిరా? ఏవిటీ ఈ వుత్తరం పట్టుకొని ఇందాకేదో ప్రేమ కలాపాలు పలుకుతున్నావ్

మా ప్రేమ కలాపాలా

శాం : ఆపేరా ఇందాక తెగమాట్లా డాత్రీగా

మా ఓహో అహా ధంకీ వ్ నా వాటిని విన్నావ్? మొత్తానికి నువ్వుండవలసిన దానివేనే ఏమీలేదు మొన్న నేను నీకు చెప్పలా

శాం ఏమని

మా అదే నేషనల్ డిఫెన్స్‌ఫండ్‌కి డ్రామా వేస్తున్నాము అందులో డైలాగ్‌లు అని మా ఏక్టు చేస్తున్నాముగా, ఇందాక నేను చెప్పి వస్తి నా డైలాగ్‌లన్నమాట మరేం లేదు నీకు ఇక్కడ వీలుంటే అక్కడ ఓన్‌గా ఏక్షన్ ప్రాక్టీస్ చేసుకోమని మా డ్రామా డైరెక్టర్ చిన్న సజెషన్ ఇచ్చారూ అందుకని, రిహార్సల్స్‌లో కూడా నేచురాలిటీ వుంటుందని, ఇక్కడో మూలనున్న ఈ పాత వుత్తరం పట్టుకొని, ఇందాక డ్రామా డైలాగ్‌లు వల్లిస్తూ వున్నప్పుడు నువ్వు వచ్చి వుంటావ్ అది సంగతి

శాం నీవేమరాలిటీ తగలెయ్య. మరి దాన్లో కూడ కమల కమల అంటూ ఆ పాడుకూత కూశావ్ కదరా, మరి

మా వచ్చాను రా భగవంతుడా నిజమే. దాన్లో కూడా కమలే కదూ వస్తుంది ఖర్మ. ఏం చేసేది దాంట్లో హీరోయిన్ కూడా కమలే అయ్యింది. ఇంకేం నీకు నామీద వున్న అనుమానం పూర్తిగా బలపడిందన్న మాట అందుకా నన్ను గుర్తు తీస్కొని మీద పడ్డావ్!

శాం ఏడవలేక పోయావ్

ధర్మా (మీసాలు మెలివేస్తూ, ఇగతాళిగా నవ్వుతూ) నాయ్! శాంతమ్మగారూ!

మా నా యేడుపు సంగతలా వుంచు అయితే ఇప్పుడు చెప్పవే నేను గడిదనైతే, నువ్వు గాడిద తల్లివన్న మాటేగా?

ధర్మా అన్నమాటేగా ఎగతాళిగా నవ్వుతాడు, భార్యవైపు చూసి)

శాం (భర్తవైపు కోపంగా చూస్తూ) ఆ మాట కొస్తే మీ అయ్య కూడా (ధర్మారావు తక్కున ఆపేస్తాడు నవ్వడం మార్యం అదే పనిగా నవ్వడం చూసి) ఊఁ ఇంకాపవోయ్ నవ్వు, మా శాంతం గాని (లోపలికి వెళ్ళబోతుంది)

మా (నవ్వడం ఆపి) అమ్మా! కాఫీ (గారంగా అంటాడు)

శాం (వెళ్తూ ఎదల్లా అరి దురుసుగా) వుండు కాసేపు, తెచ్చేవరకు ఆగలేవ్?

మా అమ్మా! అందుకే పెద్దలేమన్నారో తెలుసా!? త్వరపడి ఏదీ అనకు, ఏది వినకు, ఏదీ చెయ్యకు అన్నారు. కాబట్టి ఇక మీదట పొరపాటుగానైనా ఏది చూడొద్దు ఒకవేళ చూశావా, ఎవరికీ చెప్పొద్దు ఇందాక నేను డ్రామా డైలాగ్‌లు చెప్పేటప్పుడు నువ్వు విని పొరపాటు పడ్డావ్ ఇక ఏదెప్పుడూ అలా పొంచి వినవద్దు

శాం : అఘోరించావ్‌లే స్నానం చేసి త్వరగా తయారవ్ అవతల మీ మామయ్య వాళ్ళొచ్చే టైమయింది విన్ను చూడడానికి (వెళ్తూ వుంటే)

మా ఓ ఇదిగో రెండు నిముషాల్లో రెడీ అవుతా (హుషారుగా ఈలవేసుకుంటూ లోపలి గదిలోకి వెళ్తాడు మార్యం ధర్మారావు, అవతారం వెళ్తున్న మార్యం వైపు చూసి, తరువాత ఒకరినొకరు చూసుకొని నవ్వుతూ వుండగా, తెర నాజూకుగా జారుతుంది) ❀



నెల్లూరుజిల్లా కొత్తపల్లికి చెందిన ... బండి వెంకటరెడ్డి భార్య శ్రీమతి అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్‌వద్దనుంచి రాష్ట్రపతి పతకాన్ని అందుకుంటున్న దృశ్యం
(ఫోటో శ్రీధర్)